ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

సోమవారం 20 జనవరి 2025

కార్మికులను మోసగిస్తున్న బడా కంపెనీలు

శంషాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికులను కనస్ట్రక్షన్ కంపెనీ యాజమాన్యం మోసం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కార్మికులకు సరిగా జీతాలు ఇవ్వని కంపెనీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన దానికంటే తక్కువగా జీతాలు ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. లేబర్ అడ్డాల వద్ద మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కూడా లేదన్నారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని పాలకులు

» సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య




చింతపట్లలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న యాదయ్య

యాచారం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.యాదయ్య విమర్శించారు. ఆదివారం ఆయన యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో జీవాలకు వైద్యం అందక రైతులు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆలంపల్లి జంగయ్య, పి.వెంకటయ్య, గిరికాంత్, ప్రభాకర్, శేఖర్, రమేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా యాదిరెడ్డి

చేవెళ్ల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన బక్కరెడ్డి యాదిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్‌సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడం సంతోషంగా ఉందని, ఇకపై మరింత బాధ్యతగా పని చేస్తానని ఆయన తెలిపారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్. స్పీకర్ ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి. ఎమ్మెల్యే యాదయ్య, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



చేవెళ్ల పట్టణ వ్యూ

నెరవేరిన ఏళ్ల కల

బల్దియాలుగా చేవెళ్ల, మొయినాబాద్

గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం

చేవెళ్లలో మిగతా 4 గ్రామాలను కలపాలని డిమాండ్

చేవెళ్ల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రాజధానికి నగరం హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న చేవెళ్ల, మొయినాబాద్‌లను కొత్త మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గెజిట్ విడుదల చేసింది. దీంతో చేవెళ్ల నియోజకవర్గంలో మొత్తం మూడు మున్సిపాలిటీలు.. ఐదు మండలాలు ఉండనున్నాయి. చేవెళ్ల, మొయినాబాద్ మండల కేంద్రాలు ఇప్పటి వరకు గ్రామ పంచాయతీలుగా కొనసాగాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల, మొయినాబాద్ చుట్టుపక్కల ఉన్న సమీప గ్రామాలను కలుపుతూ కొత్త మున్సిపాలిటీలుగా మారుస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చేవెళ్ల పరిధిలో 8 గ్రామ పంచాయతీలు, మొయినాబాద్ పరిధిలో 8 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సమీప గ్రామాలను కలుపుతూ నూతన మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. అయితే ప్రభుత్వం జిల్లా, మండల స్థాయి అధికారుల నుంచి మున్సిపాలిటీ విలీన గ్రామాల వారీగా ఇదివరకే నివేదికను తెప్పించుకున్నారు. ఈ నివేదిక ఆధారంగా కొత్త



మిగతా 8వ పేజీలో...

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు

కొత్తగా ఏర్పాటైన చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోకి 8 గ్రామ పంచాయతీలు రానున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో విలీనమయ్యే గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. చేవెళ్ల (8940), దామరిగిద్ద (1582), ఇబ్రహీంపల్లి (960), కేసారం (876). దేవునిఎర్రవల్లి (1464), మల్కాపూర్ (2056), ఊరెళ్ల (2544), రామన్నగూడ (882) గ్రామ పంచాయతీలను కలిపి చేవెళ్ల మున్సిపాలిటీగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. అయితే మున్సిపాలిటీలో మొత్తం 19304 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు

ఎనిమిది గ్రామ పంచాయతీలను కలిపి మొయినాబాద్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు, ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. మొయినాబాద్ (2516), అజీజ్‌నగర్ (4757), హిమాయత్‌నగర్ (3902). ఎన్కెపల్లి (2395), చిలుకూరు (6100), పెద్దమంగళారం (4590), సురంగల్ (1810), ముర్తుజగూడ (1300)లను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. ఈ మున్సిపల్‌పరిధిలో మొత్తం 27370 మంది ఓటర్లు ఉన్నారు.

అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. సమగ్ర సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని ఆదేశించడంతో అధికారులను ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. నేటితో ఆ ప్రక్రియ కూడా ముగియనుంది. రేపటి నుంచి గ్రామ, మున్సిపల్ వార్డుల్లో సభలు నిర్వహించి అర్హుల జాబితాను ప్రదర్శించనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 26న లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించేందుకు సర్కార్ సన్నాహాలు చేస్తోంది.



అర్హులకే కొత్త కార్డులు

సమగ్ర సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక

రేపటి నుంచి గ్రామ, మున్సిపల్ వార్డుల్లో సభలు

రేషన్ కార్డుల అర్హుల జాబితా ప్రదర్శన

జిల్లాలో నేటితో ముగియనున్న సర్వే



షాద్‌నగర్‌లో సర్వే చేస్తున్న అధికారులు

రంగారెడ్డి అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కొత్త రేషన్ కార్డుల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారి నిరీక్షణకు తెరపడనుంది. ప్రభుత్వ పథకాలన్నీ రేషన్ కార్డుతోనే ముడిపడి ఉండటతో అనేకమంది వాటికి దూరమయ్యారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించడంతో పేదల్లో కొత్త ఆశలు చిగురించాయి. చివరిసారిగా గత ప్రభుత్వ హయంలో 2021లో రేషన్ కార్డులను జారీ చేశారు. ఆ తర్వాత ఒక్క కార్డు కూడా ఇవ్వలేదు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారంలోకి రాగానే డిసెంబర్ 26 నుంచి జనవరి 8వ తేది వరకు గ్రామ, వార్డు సభల

మిగతా 8వ పేజీలో...

కొత్త సభ్యులను చేర్చుకునేందుకు అవకాశం?

కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి ఇప్పటికే సర్వే కొనసాగుతుండగా పాత రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చేందుకు వివిధ సందర్భాల్లో ప్రజలు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. త్వరలోనే వీటికి మోక్షం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

71,226 దరఖాస్తులు


కొత్త రేషన్ కార్డుల కోసం 2021 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా 71,226 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 46,430 దరఖఖాస్తులను డీఎస్‌వో ఆమోదించారు. 24,796 దరఖాస్తులను తిరస్కరించారు.

సిబ్బంది కొరత వాస్తవమే..

సిబ్బంది కొరత ఉన్నది వాస్తవమే. స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆస్పత్రులో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత కూడా ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే ఎంఎల్‌టీ, ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిచేసిన వారిని ట్రైనింగ్ నిమిత్తం ప్రభుత్వ ఆస్పుత్రులకు తరలించాలి. ఆస్పత్రి కొత్త భవనం పూర్తి చేయడానికి కోసం రూ.6.9 కోట్లు మంజూరు చేయాల్సిందిగా వైద్య ఆరోగ్య శాఖకు లేఖ రాశాం. నిధులు మంజూరైతే పనులు వేగవంతంగా పూర్తవుతాయి.



- డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సూరింటెండెంట్
షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రి



షాద్‌నగర్‌లో నత్తనడకన నడుస్తున్న కొత్త భవన నిర్మాణ పనులు

సర్కారు దవాఖానాలకు సుస్తీ

చికిత్స చేయించండి ఎమ్మెల్యే సారూ..!

వేధిస్తున్న సిబ్బంది కొరత.. అందుబాటులో లేని మందులు.. నిర్వహణకు నిధులు కరువు

గర్భిణిలకు అందని ఎన్‌హెచ్‌ఎం కిట్లు.. నిలిచిన ఆస్పత్రి భవనాల నిర్మాణం

షాద్‌నగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని, అధిక నిధులు కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ... క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. పేదలు ఇప్పటికీ సర్కార్ వైద్యానికి నోచుకోవడం లేదు. చాలాప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రులు లేకపోవడం, పీహెచ్‌సీలలో సిబ్బంది, మందుల కొరత కారణంగా రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఆస్పత్రుల నిర్వహణను గాలికొదిలేయడంతో కొత్త భవనాలు నిర్మించినా నిధుల లేమితో అవి అర్థాంతరంగా నిలిచిపోతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. షాద్‌నగర్ నియోజవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో నిధుల కొరతతో 30 పడకల ఆస్పత్రి భవన నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. కొత్తగా ఏర్పాటు చేసిన చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి లేక వైద్యం కోసం స్థానికులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. సర్కారు ఆస్పత్రులపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టి సారించి పేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూడాల్సిన అవసరం ఉంది.

నిధులు లేక.. నిర్వహణ భారమై...

షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రి తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత వేధిస్తుంది. గతంలో పీహెచ్‌సీలకు అభివృద్ధి నిధులు వచ్చేవి. కాని మూడేళ్లుగా అవి నిలిచిపోయాయి. దీంతో నిర్వహణ భారంగా మారింది. కనీసం వాష్‌రూమ్స్‌ను కూడా శుభ్రపర్చేందుకు కూడా నిధులు లేకపోవడం గమనార్హం. ఒక్కో ఆస్పత్రిలో కనీసం ఇద్దరు స్టాఫ్ నర్సులు ఉండాలి. కానీ ఒక్కరు కూడా అందుబాటులో లేకపోవడంతో ఏఎన్‌ఎంలకు వారి

మిగతా 8వ పేజీలో...

వంద పడకల ఆస్పత్రికి మోక్షమెప్పుడో?

షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టారు. నిధుల కొరత వల్ల భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ మధ్య కాలంలోనే కొన్ని నిధులు మంజూరయ్యాయి. కానీ పనులు పూర్తి స్థాయిలో జరగాలంటే మరో రూ.6.9 కోట్లు అవసరమవుతాయి. ఈ నిధుల కోసం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వైద్య ఆరోగ్య శాఖకు లేఖ రాశారు. ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదు. నిధులు మంజూరు కావలంటే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తే తప్ప నిధులు మంజూరు అయ్యే అవకాశం లేదు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో బంగారు పతకం

చౌదరిగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ స్వాములు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలో బంగారు, వెండి పథకం సాధించడంతో మండల విద్యాధికారి గాయత్రీ దేవి అభినందించారు. ఆదివారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సింథటిక్ స్టేడియంలో నిర్వహించిన 14వ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ షాట్‌పుట్ విభాగంలో బంగారు పథకం, డిస్కస్‌త్రో విభాగంలో వెండి పథకం సాధించారని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

మాలల జోలికొస్తే ఊరుకోం

» మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు

చేవెళ్ల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మాలల జోలికొస్తే ఊరుకోమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. ఆదివారం చేవెళ్లలోని అంబేడ్కర్ భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలలపై వ్యతిరేక వైఖరిని మానుకోవాలన్నారు. మేధావుల ముసుగులో విషం కక్కుతున్నారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా నాయకురాలు రవళి, అధ్యక్షతన నూతనంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర కార్యదర్శి మాల వికాస్, మాల యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బేగరి మహేశ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మహేశ్, ఉపాధ్యక్షులుగా పనగారి యాదగిరి, సురేశ్, సహాయ కార్యదర్శిగా మాణిక్యం, ప్రచార కార్యదర్శిగా కె. మురళీమోహన్, కార్యనిర్వాహక కార్యదర్శి జగన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రామస్వామి, నరసింహ, శేఖర్, అరుణ్, సుదర్శన్, గణేశ్, తేజ ఉన్నారు.

భూములు తీసుకుంటే ఆత్మహత్యలే శరణ్యం

» మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇవ్వాలి

» బాధిత రైతుల డిమాండ్



లేమూరులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తున్న రైతులు

కందుకూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఫోర్త్‌సిటీ, ఫ్యూచర్‌సిటీ రోడ్డుకు భూసేకరణ చేపడితే ఆత్మహత్యలే శరణ్యమని, బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లిస్తేనే భూములిస్తామని బాధిత రైతులు తేల్చి చెప్పారు. ఆదివారం మండల పరిధిలోని లేమూరు గ్రామంలో వివిధ గ్రామాల రైతులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. పాల్గొన్నారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా నాయకులు దుబ్బాక రాంచందర్ హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... శంషాబాద్ నుంచి కందుకూరు మండలం మీర్కాన్‌పేట వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 330ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, బహిరంగ మార్కెట్ ప్రకారం ఎకరాకు రూ.5కోట్ల పరిహారం అందిస్తేనే భూములిస్తామని చెప్పారు. కానీ ప్రభుత్వ ధర ప్రకారం రూ.50లక్షల నుంచి రూ. 90లక్షలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కందుకూరు మండలంలోని తిమ్మాపురం, లేమూరు, రాచులూరు, బేగరికంచ, గుమ్మడవెల్లి గ్రామాలలో రెవెన్యూ అధికారులు 1950మంది రైతుల సంబంధించిన భూములలో 450ఎకరాలను తీసుకోవడానికి సర్వే చేయడమేమిటని అన్నారు. ప్రభుత్వ కుట్రలకు తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లేమూరు, తిమ్మాపురం, అగర్‌మియాగూడ రాచులూరు గ్రామాల రైతులు డి.సుధాకర్‌రెడ్డి, డిల్లీ గణేష్, కె.గణేష్, అనురాధ, కృష్ణవేణి, స్వామి, రమేష్, తిరుపతయ్య, రాములు, వీరయ్య, జంగయ్య, నారాయణ, రాములు, సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మామిడిపల్లికి బస్సులను పునరుద్ధరించండి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మామిడిపల్లి గ్రామానికి బస్సులను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు లేఖ రాశారు. ఈ సిఫార్సు లేఖను ఆదివారం కాంగ్రెస్ నాయకులు కొమ్ము కృష్ణ, సీతారాములు, మల్లేష్ తదితరులు డీఎంకు వినతిపత్రం అందజేశారు. షాద్‌నగర్ డిపో నుంచి నడిచే మామిడిపల్లి గ్రామ బస్సులను రద్దు చేయడంతో గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. షాద్‌నగర్ డిపో నుంచి చెర్ల అంతిరెడ్డిగూడ, అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, మొదళ్ళగూడ, మసీదు మామిడిపల్లి, గుడి మామిడిపల్లి, మామిడిపల్లి గ్రామానికి ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సులను నడిపించాలని కోరారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

లబ్ధిదారుల ఎంపిక సమగ్రంగా నిర్వహించాలి


చౌదరిగూడలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో సరిత

చౌదరిగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతూ ఈనెల 26న ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను సమగ్రంగా నిర్వహించాలని షాద్‌నగర్ ఆర్డీవో ఎస్ఆర్ సరిత అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో అధికారులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వేను ఆమె పరిశీలించారు. ఈనెల 20వ తేదీలోపు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించే గ్రామసభలో సాగుకు యోగ్యం కానీ భూముల వివరాల జాబితాను ప్రదర్శించాలని, ఏమైనా అభ్యంతారాలుంటే స్వీకరించాలని సూచించారు. తహసీల్దార్ జగదీశ్వర్, ఏవో రాజేందర్‌రెడ్డి, ఏఈవో స్వాతి ఉన్నారు.

గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్యసేవలు


అంకుశాపూర్‌లో నిర్వహించిన ఉచితవైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న మహిళ

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంత ప్రజలకు నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి సీవోవో సూర్యదేవర నీలిమా తెలిపారు. అంకుశాపూర్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఘట్‌కేసర్, బీబీనగర్, పోచంపల్లి, బొమ్మలరామారం తదితర మండలాల్లో 82 ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించి దాదాపు 40వేల మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. వైద్యపరీక్షలు చేయించుకుని కార్డు పొందిన వారికి ఆస్పత్రిలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో 541 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నీలిమా ఆస్పత్రి వైద్యులు, క్యాంపు నిర్వాహకుడు ఎడ్ల భరత్‌రెడ్డి, నాయకులు బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు, బద్దం నర్సింహారెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, కాళిదాస్‌గౌడ్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

శుద్ధ జలాలతో సంపూర్ణ ఆరోగ్యం


నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): శుద్ధ తాగుజలాలు సంపూర్ణ ఆరోగ్యానికి ఉపకరిస్తాయని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పన, కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని అన్నారు. కుప్పగండ్ల గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఆదివారం రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తెలుసుకొని సొంత నిధులతో నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని స్థానికులు సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, మొక్తాల రమేశ్, దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను, సాగర్, రమేశ్ యాదవ్ రమేశ్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, శ్రీధర్, జంగయ్య, గణేశ్, కృష్ణ, బాల్‌రాజ్, మురళియాదవ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ అండతోనే కబ్జాలు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ధన బలం, రాజకీయ అండతోనే బిల్డర్ వెంకటేష్ భూముల కబ్జాకు పాల్పడుతున్నారని మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెములలో ఏకశీలనగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 739నుంచి 749వరకు గల 149 ఎకరాల్లో 1985లో ఏకశీలనగర్ పేరుతో వెంచర్ చేశారని, అప్పటి నుంచి ప్లాట్లుగా వస్తున్న భూమిపై బిల్డర్ వెంకటేష్ కన్ను పడిందన్నారు. 2007లో అతడు తప్పుడు పత్రాలు సృష్టించి సర్వేనెంబర్లు 739 నుంచి 742 వరకు గల 47 ఎకరాల 25 గుంటల భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన ప్లాట్ల ఓనర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తెలిపారు. వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అండతోనే మండలంలో కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ప్లాట్ల ఓనర్లకు ఇళ్లు కట్టించేంత వరకు తాను అండగా ఉంటానని మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి భరోసా కల్పించారు. ప్లాట్ల ఓనర్స్‌వైపే న్యాయం ఉందని, ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని ఏకశీలనగర్ ప్లాట్ల ఓనర్స్‌కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల ఓనర్స్ అసోసియోషన్ సభ్యులు జుబేరే అక్రం, శివారెడ్డి, ఆమీర్ అక్రం, శ్రీనివాస్‌చారి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుడిపై చర్యలు తీసుకోవాలి



సీఐ శ్రీనివాస్‌గౌడ్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శంకర్‌పల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి నాయుడుపై చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కించపరుస్తూ మాట్లాడిన రామ్మూర్తి నాయుడిపై కేసు నమోదు చేయాలని నాయకులు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగపై భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని పిలుపునిచ్చిన రామ్మూర్తిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్లు మద్దిలేటి మాదిగ, ప్రశాంత్ మాదిగ, క్యాసారం శంకర్‌రావులు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో భానుప్రసాద్, వంశీ, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాంచందర్, యాదయ్య, బిక్షపతి, శ్రీనివాస్, గొట్టయ్య, నర్సింలు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పరిగిలో దొంగల భయం

వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

- పగలు రెక్కీ.. రాత్రి ఇళ్లలో చోరీలు
- పెరుగుతున్న చైన్ స్నాచింగ్‌లు
- పోలీసులకు చిక్కకుండా తస్కరణ
- కేసుల ఛేదనలో విఫలమవుతున్న పోలీసులు


పరిగిలోని ఓ ఇంట్లో దొంగల బీభత్సం(ఫైల్)


ఇటీవల పరిగి బస్టాండ్‌లో చైన్‌స్నాచింగ్ బాధిత మహిళ

పరిగి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వారం వ్యవధిలోనే పరిగి బస్టాండ్‌లో ఇద్దరు మహిళల నుంచి చైన్ స్నాచింగ్ జరిగింది. మరో వ్యక్తి వద్ద నగదు మాయం చేశారు. శుక్ర, శనివారాలు జరిగే సంతల్లో లెక్కలేకుండా దొంగతనాలు జరుగుతున్నాయి. కూరగాయల సంతలో చైన్ స్నాచింగ్‌లు, సెల్‌ఫోన్ దొంగతనాల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఏడాది కాలంలో దాదాపు 40 వరకు చిన్న, పెద్ద దొంగతనాలు జరిగాయి. వెంకటేశ్వరకాలనీ, కొడంగల్ చౌరస్తా, కాలనీలు, టీచర్స్ కాలనీలో పలు ఇళ్లలో దొంగతనాలు చోటుచేసుకున్నాయి. నిందితులను పట్టుకోవడం, కేసులు ఛేదించడంలో పోలీసులు విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రద్దీ ప్రదేశాల్లో..

రద్దీ ప్రదేశాల్లో చిల్లర దొంగతనాలు విపరీతంగా జరుగుతున్నాయి. శని, ఆదివారాల్లో జరిగే సంతలు, రద్దీగా ఉండే బస్టాండ్లు, మార్కెట్లలో దొంగతనాలు సర్వసాధారణమయ్యాయి. నెల రోజులుగా దొంగతనాల ఘటనలు ఎక్కువయ్యాయి. ఇటీవల పట్టణంలోని ఆయా కాలనీల్లో గుర్తు తెలియని వ్యక్తుల సంచారంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లాలంటేనే జంకుతున్నారు. పరిగిలో పగలంతా గుర్తు తెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించి రాత్రి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. మార్కెట్‌లో సెల్‌ఫోన్‌లతోపాటు, జేబు దొంగతనాల సంఖ్య కూడా పెరుగుతున్నది. ఐదు నెలల్లో మార్కెట్‌లో పదుల సంఖ్యలో సెల్‌ఫోన్లు పోయాయి. చాలా మంది దగ్గర జేబులో నుంచి డబ్బులు కొట్టేసిన ఘటనలు ఉన్నాయి. పరిగి మార్కెట్‌లో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవరించిన సెల్‌ఫోన్‌లే కాదు, జేబుల్లో ఉన్న డబ్బులు కూడా మాయం కావడం ఖాయం. దొంగల భయానికి ప్రజలు మార్కెట్‌కు వెళ్లడానికే భయాందోళన చెందుతున్నారు. పలుసార్లు దొంగలను పట్టుకొని అప్పగించినా పోలీస్‌స్టేషన్‌కు తరలించి తర్వాత వదిలిపెడుతున్నారని పట్టణవాసులు వాపోతున్నారు.

గుడిసెలోకి వచ్చి ఎత్తుకెళ్లారు



మాది ధారూర్ మండలంలోని అంపల్లి. బతుకుదెరువు కోసం పరిగికి వచ్చాం. మైత్రీకాలనీలో గుడిసె వేసుకుని ఉంటున్నాం. నా భర్త వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. నేను ఇళ్లలో పనికి పోతాను. దొంగలు మా గుడిసెలోకి వచ్చి రెండు సెల్‌ఫోన్లు, బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఇప్పటివరకు పట్టించుకోలేదు. సెల్‌ఫోన్లయినా పట్టుకొని ఇప్పించాలని కోరుతున్నా.

- స్వరూప, మైత్రీకాలనీ, పరిగి

మార్కెట్‌లో సెల్‌ఫోన్ కొట్టేశారు



ఒక రోజు పరిగిలోని సంతలో కూరగాయలు కొంటున్నా. కూరగాయలు చూస్తుండగా నా జేబులో నుంచి సెల్‌ఫోన్ కొట్టేశారు. వెనుకకు తిరిగి చూసేసరికి పారిపాయారు. పోలీసులకు ఫిర్యాదు చేశాను. నిత్యం పరిగి సంతలో దొంగతనాలు, పోలీసులు నిఘా పెట్టి నియంత్రించాలి.

- రాజలింగం, రాపోల్, పరిగి

త్వరలోనే కేసులను ఛేదిస్తాం



దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. పరిగిలో జరిగిన దొంగతనాల కేసులను త్వరలోనే ఛేదిస్తాం. పరిగిలో నిరంతర నిఘా పెట్టాం. పగలు, రాత్రి గస్తీ కాస్తున్నాం. సెల్‌ఫోన్ దొంగలను పట్టుకొని బాధితులకు తిరిగి అప్పగిస్తున్నాం.

- ఎం.సంతోష్‌కుమార్, ఎస్ఐ, పరిగి

తెలంగాణ పరువు తీసిన కల్వకుంట్ల కుటుంబం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నందిగామలో బస్టాండు నిర్మాణానికి స్థల పరిశీలన


బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

నందిగామ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కల్వకుంట్ల కుటుంబం అక్రమాలకు తెరతీసి దేశంలో తెలంగాణ పరువు తీసిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. కొన్ని రోజులుగా స్థానికులతో పాటు ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన.. నందిగామ మండల కేంద్రంలో బస్టాండు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం మండల కేంద్రంలో పర్యటించారు. ఈమేరకు బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు ఫోన్‌చేసి త్వరగా భూసర్వే చేసి బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. త్వరలోనే నందిగామ మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, శివశంకర్‌గౌడ్, జంగ నర్సింలు, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, కావి కృష్ణ, జంగయ్యగౌడ్, సి.నర్సింలు, పిట్టల రాములు, లింగం గౌడ్, అంజు యాదవ్, సుమన్, జంగయ్య, చిందం నర్సింలు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో, చదువులో ప్రతిభ కనబర్చాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ సహకారంతో నిర్వహిస్తున్న నందిగామ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక నాయకుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో వల్ల ఏకాగ్రతతో పాటు శారీరక ధృడత్వం లభిస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడలు దినచర్యలో భాగం కావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, యువత నందిగామ మండలకేంద్రంలో క్రికెట్ మైదానంతో పాటు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, శివశంకర్‌గౌడ్, జంగ నర్సింలు, చంద్రపాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, కావలి కృష్ణ, నర్సింలు, పాండురంగారెడ్డి, మల్లేష్ నిర్వాహకులు కరుణాకర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, దార శ్రీను, సూరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు : కసిరెడ్డి


ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నిరుపేదలందరికీ రేషన్‌కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రభుత్వ పథకాల అమలు, అసంపూర్తి పనుల పూర్తిపై అధికారులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల గూర్చి మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులు ఎవరైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని కసిరెడ్డి తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఆమనగల్లు మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు జగన్, ప్రభాకర్‌రెడ్డి, మానయ్య, బీచ్యనాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ కిషన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, బాబా, విజయ్‌రాథోడ్, తాళ్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



యాచారం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో ఏటా రూ.12వేల సాయమందిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. మండలంలోని మేడిపల్లికి చెందిన గడ్డం లక్ష్మయ్య కొంత కాలంగా దీర్ఘకాలిక వ్యాధితో నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితిని మేడిపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో రూ.2.50లక్షల ఎల్వోసీ మంజూరుకు సహకరించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జయప్రకాశ్, ఉపాధ్యక్షుడు బేత జంగయ్య కాంగ్రెస్ నాయకులు మోటె శ్రీశైలం, ముంతగణేష్, బండరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్


సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

పెద్దేముల్/తాండూరు రూరల్, జనవరి 19, (ఆంధ్రజ్యోతి): పోలీసులు, జర్నలిస్టుల మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పోలీసులు, జర్నలిస్టుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. మండలంలోని ఇందూరులోని మైదానంలో ఆదివారం ఈ మ్యాచ్ నిర్వహించారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇరుజట్ల మధ్య 16 ఓవర్లతో మ్యాచ్‌ను ప్రారంభించారు. పోలీసు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. పోలీసు జట్టు కెప్టెన్‌గా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, ప్రెస్‌జట్టు కెప్టెన్‌గా డి.రామకృష్ణలు వ్యవహరించారు.

182 పరుగులు చేసిన పోలీస్ జట్టు

ఈ మ్యాచ్‌లో మొత్తం 16ఓవర్లలో పోలీసు జట్టు 6వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. ఫోర్లు, సిక్సులతో పోలీసులు మెరిపించారు. ఈ మ్యాచ్‌లు కరన్‌కోట్, బషీరాబాద్, పెద్దేముల్, యాలాల ఎస్ఐలు విఠల్‌రెడ్డి, శంకర్, శ్రీధర్‌రెడ్డి, గిరి మ్యాచ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జట్టు విజయానికి తోడ్పాటునందించారు. అనంతరం బరిలో దిగిన జర్నలిస్టుల జట్టు మొదటి నుంచి మంచి ఆటను ప్రదర్శించింది. ఫోర్లు, సిక్సులతో ఆటను ముందుకు సాగించింది. చివరకు 7వికెట్లు కోల్పోయి 134 పరుగులు సాధించింది. పోలీసు జట్టు అధిక పరుగులు చేసి విజయం సాధించింది. పోలీసు జట్టులో ఒక వికెట్‌తోపాటు 64 పరుగులు చేసిన నగేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నారు. ప్రెస్ జట్టులో బెస్ట్ బ్యాట్స్‌మెన్ నరేష్, బెస్ట్ బౌలర్ రవి, బెస్ట్ ఫీల్డర్లుగా ముఖ్తార్, నవీన్లు నిలిచారు. విజేతలు, రన్నర్లుగా నిలిచిన జట్లకు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ నగేష్, సీనియర్ జర్నలిస్టులు వేణుగోపాల్‌రెడ్డి, వాసు, లింగేష్, భీంసేన్‌రావు, రాంచందర్, యాస వెంకట్‌రాంరెడ్డి, వడ్ల సంగమేశ్వర్, కొమిరెడ్డిపల్లి శాంతు, గోపాల్, ఎం.వెంకటేష్, జగన్నాథ్‌రెడ్డి, జావెద్, మహేష్, ట్రోఫీ, జ్ఞాపికలను అందజేశారు.

సింగపూర్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన దుద్యాల వాసి



దుద్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): సింగపూర్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దుద్యాల వాసి కలిశారు. కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం ఈర్లపల్లి గ్రామ పరిధిలోని నాన్య నాయక్ తండాకు చెందిన డాక్టర్ కిషోర్‌కుమార్ ఆదివారం సింగపూర్‌లో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

బసిరెడ్డిపల్లి వాసికి డాక్టరేట్


పీహెచ్‌డీ పట్టాను అందుకుంటున్న పద్మ

పరిగి,జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పరిగి మండలం బసిరెడ్డిపల్లి వాసికి డాక్టరేట్ వరించింది. బసిరెడ్డిపల్లికి చెందిన మదులపల్లి పద్మ 'రిగ్వేద-ప్రథమమాస్తక-ప్రథమ ద్వితీయాధ్యాయ యోహసాన-దయానంద్రిట్ భాష్యయో సుక్షష్య తులనాత్మక మధ్యయానం' అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ విద్యానంద్ ఆర్య పర్యవేక్షణంలో అధ్యయనం చేసింది. పద్మ పోస్టు గ్రాడ్యుయేట్‌లో సంస్కృతం, హిందీ సబ్జెక్టుల్లో గోల్డ్‌మెడల్ సాధించింది. పీహెచ్‌డీ పట్టాను ప్రొ.విద్యానంద్ ఆర్య చేతులమీదుగా డిగ్రీ పట్టాను అందుకుంది. ప్రవేశ పరీక్షలోనూ ఫస్ట్‌ర్యాంకు సాధించింది. యూజీసీ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిర్వహించే నెట్‌తోపాటు, నేషనల్ ఫెల్లోషిప్ ఫర్ ఓబీసీలోనూ ఎంపికైంది. పద్మ భర్త శ్రీశైలం కూడా గతంలోనే పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. భార్యభర్తలిద్దరూ పీహెచ్‌డీ చేయడం సంతోషకరంగా ఉందని వారు తెలిపారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు శ్రీహరి, రామ్మోహన్‌రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్

పరిగి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌లు అన్నారు. పరిగి నియోజకవర్గం-2025 క్యాలెండర్‌ను వారి చేతుల మీదుగా ఆదివారం పరిగి శివారులోని డాక్టర్ జగన్మోహన్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.హన్మంత్‌ముదిరాజ్, డాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయిని జగన్మోహన్, టి.రామస్వామి, ఎం.లాల్‌కృష్ణ, బి.పరశురాంరెడ్డి, బీఎస్ అంజనేయులు, బాబయ్య, రాంచంద్రయ్య, లక్ష్మయ్య, సత్యనారాయణ, బిచ్చన్న పాల్గొన్నారు.

శ్రీవర్ధన్‌రెడ్డికి కిషన్‌రెడ్డి సన్మానం


శ్రీవర్ధన్‌రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న కిషన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ వివేకానంద విద్యాసంస్థల కార్యదర్శి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహించిన లోక్ మతన్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకారం అందించిన విద్యాసంస్థల ప్రతినిధులతో పాటు శ్రీవర్ధన్‌రెడ్డిని కిషన్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న మాజీ సర్పంచ్ దండు ఇస్తారి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

శంషాబాద్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నిరుపేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి అన్నారు. ఆదివారం గ్రామానికి చెందిన ఎల్. కృష్ణగౌడ్‌కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సహకారంతో మంజూరైన రూ.60వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి, శివగౌడ్, అశోక్, సుధాకర్, తేజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ఆమనగల్లు, జనవరి 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు(సోమవారం) ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పీఆర్‌వో ఎంఏ పాష తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఎనుగొండ రామిరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్నవారికి ఉచితంగా ఐవోఎల్ ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల, సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



షాద్‌నగర్ రూరల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లిలో రుక్మిణీ సత్యభామ సమేత వేణు గోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. తెల్లవారు జామున 5 గంటలకు స్వామివారికి విశేష అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామిని, రుక్మిణీ, సత్యభామలను అందంగా ముస్తాబు చేశారు. విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం నిర్వహించి యాగశాల ప్రవేశంతో నిత్యార్చన చేపట్టారు.

రేపటి నుంచి గ్రామ సభలు

కందుకూరు, జనవరి 19(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 21 నుంచి 23వరకు మండల పరిధిలోని 35 గ్రామాల్లో సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సరిత ఆదివారం తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల మంజూరుకు లబ్ధిదారుల దరఖాస్తులకు సంబంధించి ఈనెల 16 నుంచి 20వరకు అధికారులు సర్వే చేశారని, రేపటి నుంచి 23వరకు గ్రామసభలను ఏర్పాటు చేసి అసలు లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పారు. 21న కందుకూరు, కొత్తగూడ, రాచులూరు, బేగంపేట, గూడూరు, అన్నోజిగూడ, బేగరికంచ, మీర్కాన్‌పేట, గుమ్మడవెల్లి, కొలన్‌గూడ, పులిమామిడి, ధన్నారం, నేదునూరు, బాచుపల్లి, గ్రామాలలో.. 22న దెబ్బడగూడ, జైత్వారం, బైరాగిగూడ, లేమూరు, కటికపల్లి, కొత్తూరు, సార్లరావులపల్లి, ఆకులమైలారం, ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, చిప్పలపల్లి, మురళీనగర్, జబ్బార్‌గూడ గ్రామాల్లో.. 23న పెద్దమ్మ తండా, దావుత్‌గూడతండా, సరస్వతిగూడ, అగర్‌మియాగూడ, దాసర్లపల్లి, దాసర్లపల్లి తండా, తిమ్మాపురం, మాదాపురం గ్రామాలలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆమనగల్లు పరిధిలో..

ఆమనగల్లు, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. సోమవారం ఆకుతోటపల్లి, చెన్నంపల్లి, చింతలపల్లి, కోనాపూర్, కొత్తకుంట తండా, 22న మేడిగడ్డ తండా, మంగళపల్లి, పోలెపల్లి, రాంనుంతల, సీతారామ్‌నగర్ తండా, శెట్టిపల్లి, శంకర్‌కొండ తండా, సింగంపల్లిలో సభల ఉంటాయన్నారు.

కడ్తాల పరిధిలో..

కడ్తాల్ : ఈనెల 21న అన్మాస్‌పల్లి, నార్లకుంట తండా, మక్తమాదారం, బాలాజీనగర్, గడ్డమీది తండా, గోవిందాయిపల్లి, చెల్లంపల్లి, కొండగాని బోడు తండా, 22న చరికొండ, కర్కల్‌పహాడ్, మద్రిపల్లి, రావిచెడ్, రేఖ్యతండా, కడ్తాల్, సాలర్‌పూర్, న్యామతాపూర్, 23న ముద్విన్, పల్లెచెలుక తండా, ఎక్వాయిపల్లి, మైసిగండి, పెద్దవేములోనిబావితండా, వాసుదేవ్‌పూర్, గోవిందాయిపల్లి, గానుగుమర్ల తండాలో సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుజాత తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఇబ్రహీంపట్నం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నాగన్‌పల్లి రోడ్డు వైట్ గోల్డ్ దగ్గర సబ్‌స్టేషన్ ఫీడర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కారణంగా నేడు(సోమవారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీ సీతారాములు తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. సీతారాంపేట్, భాగ్యనగర్ కలానీ, అంబేద్కర్ నగర్, నాగన్‌పల్లి, వైట్‌గోల్డ్, ఆక్టోపస్, తట్టిఖానా ఏరియాలో విద్యుత్ ఉండదని తెలిపారు.

తైబజార్ వేలమెప్పుడో?

- పాత వ్యక్తులతోనే పైసా వసూల్..
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- గడువు ముగిసినా ఊసే లేని వేలం



చౌదరిగూడలో కొనసాగుతున్న వారాంతపు సంత(ఫైల్)

చౌదరిగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో గడువు ముగిసినా తైబజార్ వేలం వేయకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. వచ్చే కొద్దిపాటి ఆదాయంతో పంచాయతీలో అభివృద్ధి పనులకు నిధులను వినియోగించేవారు. కానీ, పాత వ్యక్తుల గడువు తీరినా తైబజారు వేలం నిర్వహించడం లేదు. 2023 మార్చిలో చౌదరిగూడ సంతను రూ.5 లక్షలకు వేలం దక్కించుకున్నారు. గత మార్చి నెలలోనే వేలం గడువు ముగిసింది. ఈ సారి సంత తైబజారు వేలం జరిగేనా అంటూ మండల వాసులు చర్చించుకుంటున్నారు. ప్రతీవారం జరిగే సంతలో వసూలైనా తైబజార్ డబ్బు ఎవరి చేతుల్లోకి వెళుతోంది? ఎక్కడ జమ చేస్తున్నారనే చర్చ సాగుతోంది. వివరాల్లోకి వెళ్లితే.. జిల్లేడ్ చౌదరిగూడలో ప్రతీ గురువారం సంతకు మండల రైతులతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాలైన చౌడాపూర్, పరిగి, పూడూర్, కొందుర్గు పరిసర ప్రాంతాల రైతులు సాగుచేసిన కూరగాయలు విక్రయానికి తెస్తుంటారు. వ్యాపారస్తులు షాద్‌నగర్, శంషాబాద్, మహబూబ్‌నగర్ వంటి నగరాల్లో ఆకుకూరలు, కూరగాయలు కొనుగోలు చేసి చౌదరిగూడ సంతలో విక్రయించేందుకు వస్తుంటారు. వారి వద్ద నుంచి తైబజారు వసూలు గంపకు రూ.40 నుంచి రూ.200 వరకు ధర నిర్ణయించి డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే, సంతలో కూరగాయలు అమ్ముకోవాలంటే వ్యాపారస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడువు దాటినా నేటికీ పాత వ్యక్తులే తైబజార్ వసూలు చేస్తుండడంతో డబ్బు ఎక్కడికి వెళుతుందో తెలియని పరిస్థితి దాపురించిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

బలవంతంగా వసూలు చేస్తున్నారు



వ్యవసాయ పొలంలో పండించిన ఆకుకూరలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాం. చౌదరిగూడ సంతలో ఆకుకూరలు అమ్ముకోవడానికి వస్తే తైబజారు వసూలు ఆకుకూరలకు రూ.40 నుంచి రూ.100వరకు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకుంటే కాంటా, బాటులను తీసుకెళ్తున్నారు. చేసేదేమీ లేక అడిగినంత ఇచ్చేస్తున్నాం.

- బాలమణి, కూరగాయల విక్రయదారు, ముష్ఠిపల్లి, జిల్లేడ్ చౌదరిగూడ

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



కందుకూరు : సాయిరెడ్డిగూడలో బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభిస్తున్న సీఐ కృష్ణంరాజు



షాబాద్ : బహుమతులు అందిస్తున్న మధుసూదన్‌రెడ్డి

షాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిషత్తు ఉంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలో మల్లి మహేష్ తండ్రి జంగయ్య జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి మొదటి బహుమతి షాబాద్ జట్టుకు రూ.10వేలు.. రెండో బహుమతి నాగర్‌కుంట జట్టుకు రూ.5వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. గుడిమల్కాపూర్ ఏ ఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సుభాష్‌రెడ్డి, కిషోర్‌నాయక్, దయాకర్, రఫీక్, రమేష్, వెంకటయ్య, సాయి, జలీల్, క్రీడాకారులు పాల్గొన్నారు. అలాగే క్రీడలు మానసిక ఉల్లాసం, స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు తెలిపారు. కందుకూరు మండలం సాయిరెడ్డిగూడ గ్రామం లో గ్రామానికి చెందిన జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యదర్శి పంతునాయక్, మాజీ సర్పంచ్ బుక్క మహేష్, జి.రామకృష్ణ, సి.శ్రీనివాస్, కె.శ్రీను.ఎ.నరసింహ, కంద పెద్ద నర్సింహ, తదితరులున్నారు. నేదునూరులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మాజీ వైఎస్ ఎంపీపీ జి.శమంతప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డిలు బహుమతులు అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ బి.శ్రీనివాస్, నాయకులు ఎండీ అఫ్జల్ బేగ్, బి.సురేష్, ఎస్.వెంకటేష్, ఎ.కుమార్, వి.శ్రీరాములు, వి.బాబు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే కొత్త కార్డులు

(5వ పేజీ తరువాయి)

ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. కానీ కార్డులను జారీ చేయలేదు. ఇప్పుడు అప్పుడు అంటూ ఏడాది గడిపారు. రేషన్ కార్డులు లేక అనేక మంది ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి, రూ.500కే వంట గ్యాస్ తదితర పథకాలకు చాలామంది దూరమయ్యారు. ఏళ్ల తరబడి రేషన్ కార్డులు జారీ చేయక పోవడంతో లబ్ధిదారుల సంఖ్య పెరిగింది. ఈ పదేళ్లలో పెళ్లి చేసుకుని అత్తారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. ఇలాంటి వారంతా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు కొత్త రేషన్ అర్హులుగా పౌరసరఫరాల శాఖ ప్రాథమికంగా గుర్తించింది. ఇందులో రంగారెడ్డి జిల్లాలో 29,405 కుటుంబాలు ఉండగా, 54,325 మంది సభ్యులు ఉన్నారు. ప్రాథమికంగా గుర్తించిన ఈ దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈనెల 20వ తేదీన సర్వే ప్రక్రియ ముగియనుంది. జిల్లాలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. నాలుగు రోజుల పాటు ఆయా శాఖల బృందాలు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈనెల 21నుంచి 24వరకు గ్రామ, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రదర్శించనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26న లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం కసరత్తు చేస్తున్నారు.

నిబంధనలు ఇవి..

కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతంలో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించరాదు. 3.5 ఎకరాల మాగాణి, 7.5 ఎకరాల మెట్ట మించకుండా ఉండాలి. కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు నంబర్లతో మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

మార్పులు చేర్పులు..

కొత్తరేషన్ కార్డులతో పాటు మార్పులు చేర్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇందుకోసం జిల్లాలో ఇప్పటివరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా 8,398 దరఖాస్తులు రాగా.. అందులో 3,589 దరఖాస్తులు ఇన్‌స్పెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉండగా.. తహసీల్దార్ లాగిన్‌లో 979 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. డీఎస్‌వో 3,301 దరఖాస్తులను ఆమోదించగా 529 దరఖాస్తులను నిరాకరించారు.

జిల్లాలో 5,58,410 కార్డులు

జిల్లాలో మొత్తం 5,58,410 రేషన్ కార్డులు ఉన్నాయి. అందులో అంత్యోదయ ఆహార భద్రత కార్డులు 33,481, ఆహార భద్రత కార్డులు 5,24,890 ఉన్నాయి. అన్నపూర్ణ కార్డులు 39 ఉన్నాయి. జిల్లాలోని 5.58 లక్షల రేషన్ కార్డులకు సంబంధించి 18,22,532 యూనిట్లు ఉండగా.. ప్రతి నెలా 11559.197 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 936 రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నారు.

సర్కారు దవాఖానాలకు సుస్తీ

(5వ పేజీ తరువాయి)

బాధ్యతలు అప్పగించడంతో పనిభారంతో సతమతమవుతున్నారు. గతంలో గర్భిణులకు ఇచ్చే కేసీఆర్ కిట్ల పేరు మార్చి ఎన్‌హెచ్‌ఎం కిట్లుగా పేరు మార్చారు. ప్రస్తుతం అవికూడా ఇవ్వకపోవడంతో ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే గర్భిణుల సంఖ్య తగ్గిపోతోంది. నర్సులు కూడా అందుబాటులో లేకపోవడంతో ఆరోగ్య కేంద్రాలలో ప్రతీ రోజు 5 నుంచి 10 కాన్పులు మాత్రమే జరుగుతున్నాయి. ఒక్క షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిలో మాత్రం 100 కాన్పులు జరుగుతున్నాయి. సిజేరియన్ అవసరమున్న కేసులకు సంబంధించి అనస్తీషియా వైద్యుడు వారంలో రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. అయితే, కేవలం మంగళ, శుక్రవారాల్లోనే కాన్పులు చేస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిలో 86 పోస్టులకు గాను 54 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారు. అలాగే కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 33 పోస్టులకు గాను 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఆస్పత్రి ఒక వైద్యుడితో నడుస్తుంది. మరో వైద్యుడు దీర్ఘకాళిక సెలవుపై వెళ్లారు. ఇక్కడ 30పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి సరిపడా నిధులు మంజూరు కాకపోవడంతో పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. కొత్తూరు పీహెచ్‌సీ రంగాపూర్ గ్రామ శివారులో ఉంది. ఇది మండల కేంద్రానికి దూరంగా ఉండటంతో అక్కడికి వెళ్లడానికి రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆపరేషన్ థియేటర్ సదుపాయం కూడా లేదు. కొందుర్గు పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా, ఒక్కరు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. అలాగే సీనియర్ అసిస్టెంట్, 6 ఎంఎల్‌పీహెచ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మందులు అందుబాటులో లేకపోవడంతో బయట మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సి వస్తుంది. చౌదరిగూడ మండల కేంద్రంగా ఏర్పడి ఏళ్ల గడుస్తున్నా నేటికి అక్కడ ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం చేపట్టలేదు. కేవలం సబ్‌సెంటర్ ద్వారా మాత్రమే చికిత్సలు అందజేస్తున్నారు. అందులో కూడా మందులు ఉండటం లేదు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్య పోస్టు మాత్రమే ఉంది. పీహెచ్‌సీ పరిధిలో ఏడుగురు ఆయుర్వేదిక్ వైద్యులను నియమించారు. ఇందులో కూడా ఒక పోస్టు ఖాళీగా ఉంది. నందిగామ పీహెచ్‌సీలో తాగు నీటి సమస్య ఉంది. ఆస్పత్రి భవనం రోగులకు సరిపడా లేదు. ఇక్కడ బీపీ, షుగర్ లాంటి పరీక్షలు మాత్రమే నిర్వహిస్తున్నారు. షాద్‌నగర్ పట్టణానికి సమీపంలో ఉండటం వల్ల రోగులంతా ఇక్కడికే వస్తున్నారు. ఈ పీహెచ్‌సీని మరింత మెరుగు పర్చాల్సిన అవసరం ఉంది.

మందుల్లేవ్ అంటున్నారు..



ఒంటి మీద దరద వస్తుందని కొందుర్గు పీహెచ్‌సీకి వచ్చాను. వైద్యులు పరిశీలించి దరదకు ఇక్కడ మందులు లేవని చీటి రాసిచ్చి బయట కొనుక్కోమన్నారు. డబ్బులు లేకనే సర్కారు దవాఖానాకు వస్తే ఇదీ పరిస్థితి.

- చిన్న చంద్రయ్య, భైరంపల్లి

80వ రోజుకు చేరిన దీక్షలు

తలకొండపల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం గట్టిప్పలపల్లి గ్రామస్థులు పోరాటం ఉధృతం చేశారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరహార దీక్షలు ఆదివారం 80వ రోజుకు చేరాయి. దీక్షల్లో జేఏసీ నాయకులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు. సంఘీభావంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పా టు చేసే కొత్త మండలాల్లో గట్టిప్పలపల్లిని చేర్చాలని జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు శరత్ చంద్ర, అంజనేయులు గౌడ్‌లు డిమాండ్ చేశారు.

నెరవేరిన ఏళ్ల కల

(5వ పేజీ తరువాయి)

మున్సిపాలిటీల జాబితాలో చేవెళ్ల, మొయినాబాద్‌లను చేరుస్తూ గెజిట్ విడుదల చేసిందని సంబంధిత శాఖ అధికారులు స్పష్టం చేశారు.

చేవెళ్ల మున్సిపాలిటీపై పెదవి విరుపు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన చేవెళ్ల మున్సిపాలిటీ భౌగోళికంగా ఏర్పాటు చేయలేదని ఆయా రాజకీయ పార్టీల నాయకులు అసంతృప్తితో ఉన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీని 12 గ్రామ పంచాయతీలతో ఏర్పాటు చేయాలని మండల స్థాయి అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. అయితే ఉన్నతాధికారులు మాత్రం 8 గ్రామ పంచాయతీలను వీలినం చేస్తూ కొత్త మున్సిపాలిటీగా గెజిట్ విడుదల చేసింది. చేవెళ్ల రెవెన్యూ పరిధికి సమీపంలో ఉన్న పామెన (1348), కందవాడ(1800), పలుగుట్ట (1000). మల్లారెడ్డిగూడ (612) గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయకపోవడంపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ నాయకులు తప్పు పడుతున్నారు. అధికారులు 12 పంచాయతీలు అని ఒకటి, 8 పంచాయతీలు అని మరొకటి ఇలా రెండు నివేదికలు పంపించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 8 గ్రామ పంచాయతీలు కాకుండా 12 పంచాయతీలను కలుపుతు చేవెళ్ల మున్సిపాలిటీగా ప్రకటించి ఉంటే బాగుండేదని రాజకీయ మేథావులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై పునరాలోచించాలని మిగతా నాలుగు గ్రామ పంచాయతీల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నందిగామ : టీచర్ భాస్కరయోగితో నర్సప్పగూడ స్కూల్ పూర్వ విద్యార్థినులు

మంచాల, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మంచాల మండల పరిధి ఆరుట్ల జడ్పీ హైస్కూల్‌కు చెందిన 1992 బ్యాచ్‌కు టెన్త్ విద్యార్థులు ఆదివారం కాగజ్‌ఘాట్ సమీపంలో ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 33 సంవత్సరాల తర్వాత పాత స్నేహితులంతా ఒకే చోట కలిసి వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు చీరాల రమేష్, పాండాల రవిగౌడ్, కాసుల ఆంజనేయులు, వెదటి భాస్కర్, పాలకుర్ల నరేందర్‌గౌడ్, బాల్‌రాజ్, జగన్మోహన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, కె.పద్మ, శ్రీనివాస్, కవిత, సవిత, అలివేలు, సరిత, రజిత, శోభారాణి, జంగయ్య, శివ, హన్మంతు, రమేష్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

నందిగామ : మండలంలోని నర్సప్పగూడ ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరం టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నందిగామ శివారులోని ఓ రిసార్ట్‌లో జరుపుకున్నారు. ఈసందర్భంగా వారికి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుడు భాస్కరయోగిని సన్మానించారు. సునిత, అలివేలు, లిఖిత, రాజు, బాల్‌రాజ్, చంద్రశేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల : దేవుని ఎర్రవల్లి పాఠశాలలో 2001-2002 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు చేవెళ్ల సమీపంలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : 19 సంవత్సరాల తదనంతరం స్నేహితులు ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయత పంచుకున్నారు. మహాలింగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 10వ తరగతి విద్యార్థులు ఆదివారం రోజున అలంఖాన్‌గూడ పరిధిలోని పంక్షన్‌హాల్‌లో అప్పటి ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పూల మాలలతో సత్కరించారు. చిన్ననాటి తరగతి గదిలో జరిగిన అనుభూతులను వారందరూ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పేలుడు పదార్థాలు స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

ఆమనగల్లు, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అక్రమంగా నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన ఆదివారం కడ్తాల మండలం చల్లంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ వరప్రసాద్ తెలిపిన వివరాల మరకు.. చల్లంపల్లిలో ఉన్న ఓ మైనింగ్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలను నిల్వ ఉంచారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ పేలుడు పదార్థాలు ఉంచిన స్థలాన్ని పరిశీలించారు. 13 కట్టల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకొని మైనింగ్ సూపర్‌వైజర్ శంకర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మైనింగ్ ఓనర్ అశ్విన్, కేర్‌టేకర్ శ్రీనివాస్‌లు పరారీలో ఉన్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చెరువులో దూకిన వ్యక్తి!

- గాలింపు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు

ఇబ్రహీంపట్నం, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం చెరువులో ఓ వ్యక్తి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానాలు తలెత్తడంతో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సోమవారం గాలింపు చర్యలు చేపట్టాయి. ఇక్కడ చెరువు పెద్దతూము వద్ద సోమవారం ఉదయం ఓ మోటార్ సైకిల్, హెల్మెట్, పర్సును చూసిన బాటసారులు పోలీసులకు సమాచారమిచ్చారు. అయితే, పర్సులో మహేష్(30) పేరుతో ఆధార్ కార్డు లభించింది. హయత్‌నగర్ పరిధి మునగనూరు అడ్రస్ ఉంది. బైక్‌కూడా అతని పేరునే ఉంది. కాగా, మహేష్ అనే వ్యక్తి ఆదివారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఇక్కడ చెరువు వద్ద దొరికిన బైక్, పర్సు మహేష్‌విగా గుర్తించడంతో అతనే చెరువులో దూకి ఉంటాడా అనే అనుమానాలు తలెత్తడంతో రాత్రివరకు గాలించినా ఆచూకీ దొరకలేదు.

ఆర్టీఐ పరిరక్షణ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడిగా నారాయణ



శ్రీనివాస్ నుంచి నియామకపత్రం అందుకుంటున్న నారాయణ

కందుకూరు, జనవరి 19(ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)పరిరక్షణ కమిటీ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని లేమూరుకు చెందిన ఎడ్ల నారాయణను నియమించినట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం లేమూరులో నిర్వహించిన సమావేశంలో నారాయణకు ఆయన నియామకపత్రాన్ని అందజేశారు. పులిమామిడికి చెందిన ఎస్డీ ఫయాజ్‌ను కందుకూరు మండలాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా జాయింట్ సెక్రటరీ జాల సురేందర్, యాదయ్య, శ్రీనివాస్‌యాదవ్, మండల నాయకులు అమీర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడికి సన్మానం



అనంతరెడ్డిని సన్మానిస్తున్న సీనియర్ నాయకులు

చేవెళ్ల, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఇటీవల బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడిగా నియమితుడైన అత్తెల్లి అనంతరెడ్డిని రాష్ట్ర సీనియర్ నాయకుడు శేరి నర్సింగ్‌రావు సన్మానించారు. ఆదివారం పట్టణ కేంద్రంలో అనంతరెడ్డి నివాసంలో కలిసి సన్మానించారు. నర్సింగ్‌రావు మాట్లాడుతూ చేవెళ్ల మండలంలో బీజేపీ బలోపేతానికి యువకుడికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం హర్షనీయమన్నారు. అందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అత్తెల్లి విఠల్‌రెడ్డి, నాయకులు చేగూరి ప్రవీణ్‌రెడ్డి, జి. శ్రీనివాస్‌రెడ్డి, మల్గారి భార్గవ్‌రెడ్డి, జయసింహరెడ్డి, విష్ణు, జి. మహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



హెచ్ఎం రాజశ్రీని సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రవికిరణ్ రెడ్డి అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ ఇటీవల బదిలీ అయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తారాసింగ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం రాజశ్రీని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆరు సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. నాయకులు, గ్రామస్థులు రామస్వామి, దుడ్డు మల్లయ్య, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్, శేఖర్, భాస్కర్, ఉపాధ్యాయులు బాల్‌రామ్, అంగన్‌వాడీ టీచర్ నిర్మల, ఆశా కార్యకర్త మాధవి, పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన చిన్నమల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ బక్కికుమార్, బీజేపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ గ్రామ కమిటీ ద్వారా రూ.10,500 సమకూర్చి బాధిత కుటుంబానికి అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, యాదయ్య, రాజుయాదవ్, వెంకటేశ్, జంగయ్య, శేఖర్, శ్రీశైలం, మనోహర్, శివకుమార్, శివశంకర్, కుమార్, మహేందర్, శివానంద్, సత్తయ్య, రవి, నవీన్, అంజి, యాదయ్య, శ్రీకాంత్, సురేశ్, సుభాష్, నాయకులు తదితరులు ఉన్నారు.